
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 02 సెప్టెంబర్ 2025

# ఆర్డీటి సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించాలని
# 15వ తేదీన 10 వేల మందితో భారీ ర్యాలీ

అనంతపురము,సెప్టెంబర్ 01 (అనంత ప్రభ )

ఆర్డీటి సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించి విదేశీ నిధులు వెంటనే విడుదల చేయాలని 10 వేల మందితో టవర్ క్లాక్ దగ్గర వున్న ఆర్ట్ కళాశాల మైదానం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ 15.09.2025వ తేదీ ఉదయం 10.00 గం|| ర్యాలీ ప్రారంభంఅనంతపురం జిల్లా గ్రామాల వారు, పేదల పెన్నిధి ఉమ్మడి జిల్లా నీ కాదు రాయలసీమ కరువు సీమ ప్రాణ దాత ఫాదర్ ఫెరెర్ గారు చేపట్టిన మహిళా కమిటీ వారు, ఆర్థిటి లబ్దిదారులు, అన్నివర్గాల వారు, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, మేధావులు, విద్యార్థులు, ప్రజలు మరియు ప్రజాస్వామ్య వాదులారా!

"గౌ. ఎ.పి. ముఖ్యమంత్రివర్యులు, గౌ. ఉపముఖ్యమంత్రి గారు, గౌ. రాష్ట్ర మంత్రివర్యులు లోకేష్ గారు ఢిల్లీ వెళ్లి, ఆర్టీటి యఫ్ సి.ఆర్.ఏ. ను పునరుద్దరించాలని కేంద్ర హోమ్ మంత్రి గారిని కలిసి ఆర్డీటి విషయం తెలియజేశారు. ఆయన తప్పకుండా చేస్తానని మాట ఇచ్చారు. అయితే ఇంతవరకు పనిజరగలేదు. ఆ తరువాత ఉమ్మడి అనంతపురము జిల్లా మంత్రులు, యం.పిలు మరియు ఎమ్మెల్యేలు కూడా ఢిల్లీ వెళ్ళి కేంద్ర మంత్రులు మరియు పెద్దలందర్నీ కలిసి యఫ్ సి.ఆర్.ఏ.ను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. అయినా ఇంతవరకు కేంద్ర ప్రభుత్వంలో కదలిక రాలేదు. ఇకపోతే ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఆర్డీటి వారు ఎస్సీ, ఎస్టీ వారికి ఎంతో సహాయ సహకారాలు వున్నందున వారి సేవలకు రుణం తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో పలు కార్యక్రమాలు వివిధ రూపాలలో పనిచేశారు. అయినా కేంద్ర ప్రభుత్వం స్పందించనందున ఈ రోజు మేము 10 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించడానికి సమాయత్తమైనామని తెలియజేస్తున్నాము."

గౌరవనీయులు ఫాదర్ విన్సెంట్ ఫెర్టర్ గారు ఆయన సతీమణి అన్నీ షెరర్ గారు స్పెయిన్ దేశం నుండి ఇండియాకు వచ్చి ఆంధ్రప్రదేశలో తిరిగి ఉమ్మడి అనంతపురము జిల్లా వెనుకబడిన ప్రాంతమని గ్రహించి, మన జిల్లాలో 1969లో సంస్థను స్థాపించి స్పెయిన్ మరియు ఇతర దేశాలలో తిరిగి విధులు తీసుకొని వచ్చి మొదటగా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఆ తరువాత బి.సి ఇతర వెనుకబడిన వర్గాలను అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజలలో ఫారడేగారు చిరస్థాయిగా నిలిచిపోయారు.



ఆర్టీటి సంస్థ చేపట్టిన కార్యక్రమాలులో ముఖ్యమైన అంశాలు:

11 ఆర్టిటి- 152 రెవెన్యూ మండలాలు, 3908 గ్రామాలలో 4,50,000 కుటుంబాలను ముప్పై సం||లుగ అక్కున చేర్చుకొని కవర్ చేసిన సేవకులు ఫోదర్ గారు.

ఆర్టీటి- ఫాదర్ నిర్మించిన మూడు అనుపుకులు బత్తలపల్లి కళ్యాణదుర్గం, కణేకల్లో 691 మంది వైద్యసిబ్బందితో 8,30,000 మంది దిల్ పేషంట్లు, 60,000 మంది ఇన్ పేషంట్లకు సేవలందించడంతో పాటు సంవత్సరానికి 15,000 మంది మహిళలకు కాన్పులు, 16,000 మందికి నిద్దరేలా చేసి వైద్య సేవలందించిన మహానుభావుడు-

20 విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులకు, ఆర్ఫన్స్ 1000 మందికి 1261 వుబడికి ట్రైనింగ్ ఇచ్చి 1483 నుండి ఉద్యోగభద్రత కల్పించి మరియు 10.981 మందికి డ్రైవర్స్ రూరల్ విద్యార్థులకు అందజేసిన దార్శనికులు ఫాదర్ గారు.

నాలుగు హెల్ప్ (గ్రూపుణ ఏర్పాటు చేసి 21 కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా చైతన్యపరచి నెలకు ప్రతి మహిళకు 4,000/ఫాదర్ గారు. అర్టీ - 4,176 మంది మహిళలకు, 3 నుండికి -12 ఆదాయం పొందేవిధంగా ఏర్పాట్లు చేసిన ధర్మమూర్తి

అర్టీడి - 87,632 ళ్లు నిర్మించి 56,241 1689 కమ్యూనిటీ హాల్స్, 197 ప్రభుత్వ స్కూల్లో ప్రత్యేక తరగతి గదులు మరియు 1009 అదనపు రూములు, డీహ్యాలి లిటేషన్ మరియు డిజేబిలిటి స్కూల్స్ 21 మరియు 148 బాలబాలికలకు (నిస్సహాయులు) మరియు 1488 య-ువతీయువకులకు 55% ఉద్యోగ భద్రత కల్పించిన ప్రనత-ఫాదర్ ఫెరెర్

క్రీడా రంగంలో రెండు వెల సం || నుండి అన్ని క్రీడలలో యువతీయువకులకు శిక్షణ ఇచ్చి వారిని జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో రాణించే విధంగా తీర్చవద్ద మరియు జిల్లాలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నిర్మించి రంజీమ్యాచ్లు తదితర క్లాస్-1 క్రికెట్ మ్యాచ్లు జిల్లా ప్రజలకు చూపించి జిల్లాకు అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన దూరదృష్టి గల వ్యక్తి సాదర్ గారు.

7).ఆర్.డి.టి. వ్యవసాయరంగంలో 1,00,000 టిసి యంబ నీటి సదుపాయం కల్పించి, 36,957 హెక్టార్ల భూమిలో 35,479 మంది రైతులు సాగుచేసుకుంటున్నారు. 755 కి.మీ పొడువునా రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటించారు. 716 హెక్టార్లలో సామాజిక ఫారెస్ట్ ను అభివృద్ధి చేసి, పర్యావరణానికి పెద్దపీట వేసి పర్యావరణ పరిరక్షకుడుగా పేరొందిన ఫాథర్ ఫెరెర్ గారు.తొమ్మిది ఆర్టీటి వారు ఎస్సీ, ఎస్టీలకే కాకుండా ఇతర వర్గాలకు పై సదుపాయాలన్నీ కల్పించినది. కేంద్ర ప్రభుత్వం (యఫ్.సి ఆర్.ఏ)ను పునరుద్ధరించక విదేశీ నిధులు విడుదల చేయక ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కాక, ఇతర వర్గాల అభివృద్ధి కూడా నిలబడి పోయినందున ఈ రోజు ఎస్సీ, ఎస్టీ అఖిలపక్షి కమిటీ పాలికేన ద్వారా 113 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించే విధంగా కార్యక్రమము నిర్వహించాలని తలపెట్టాము కావున ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజలందరూ పది వేల మందికి తగ్గకుండా విచ్చేసి భారీ ర్యాలీ నిర్వహిమనతో పాటు మన లైఫ్ డెత్ సమస్యగా భావించి అటిని రక్షించుకుందాం- మనల్ని ఆర్టీటి రక్షిస్తుంది" అనే నినాదంతో ముందుకెళ్ళే కార్యక్రమం విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రజలకు ఉద నమస్సులతో విజ్ఞప్తి చేస్తున్నాము.

ఉద్యమ కార్యాచరణ చేపట్టిన వారు ప్రతి ఒక్కరు జిల్లా అదోక్ కమిటీగా భావించి పనిచేసి అందర్నీకలుపుకొని ఆర్.డి.టి.కాపాడుకుందాము.

## పత్తి దిగుమతిపై సుంకముతగ్గింపు జీవో ఉపసంహరించుకోవాలి

శింగనమల, సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)

సెప్టెంబరు 1 రైతాంగ కోర్కెల దినం సంధర్భంగా శింగనమల కేంద్రములో ఏపి రైతుసంఘము అద్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జెండాను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా రైతు సంఘంఅనంతపురము జిల్లా అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,

కేంద్ర రాష్ట్ర పాలకప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి పాలకులు అధికారంలోకి రాకముందు రైతే రాజు రైతు లేనిదే రాజ్యము లేదు అనిగోప్ప,ప్రగల్బాలు చెప్పడం అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన అ మాటలుఅన్ని అవిరి నీటి మూటలుగా మారుతున్నాయి అందువలన రైతులు ప్రతిసంవత్సరము అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల వైపు మల్లుతున్నారు ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతున్నది ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యల పైన పూర్తిగా దృష్టి సారించి రైతు డిమాండ్లను తక్షణమే పరిష్కారము చేయాలి.ప్రత్యామ్మయవిత్తనాలు రైతులకు ఉచితంగా అందించాలి,యూరియా రైతులకుఅందుబాటులోఉంచాలి, డా|| యం.యస్. స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయం సి2ం50కు మద్దతు ధరల చట్టం అమలుచేయాలి, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విధ్యుత్ చట్టం 2022ను ఉపసంహరించాలి. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ మోటార్లకు, స్మార్ట్ మీటర్లు బిగించే పక్రియను రద్దు చేయాలి.జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరంతో సహా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు విడుదల చేయాలి. ఎన్నికల వాగ్దానంగా ప్రకటించిన ప్రతి రైతుకు 20 వేలు సాగుసాయం తక్షణం అందించాలి. రైతు రుణ విమోచనచట్టం తేవాలి. రైతుల రుణాలన్నింటిని ఒక పర్యాయం మాఫీ చేయాలి, పాడి రైతులకు మద్దతు ధర కల్పించాలి. కౌలు రైతుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలి.2013 భూ సేకరణ చట్టంలో రైతు



వ్యతిరేక అంశాలను రద్దు చేయాలి. సమగ్ర పంటల భీమా పథకాన్ని సర్వే నెం. యూనిట్ గా అన్ని పంటలకు వర్తింపచేయాలి. భీమా రుసుం ప్రభుత్వాలే భరించాలి. 50 సంవత్సరాలు నిండిన రైతులు, గ్రామీణ పేదలకు నెలకు 10 వేలు పెన్షన్ ఇవ్వాలి. అటవీ హక్కుల చట్టం 2006ను కఠినంగా అమలు చేయాలి. సహజవనరుల దోపిడీని అరికట్టాలి. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టేలా చట్టం రూపొందించాలని అంధ్రప్రదేశ్ రైతుసంఘము తరపున డిమాండ్ చేయడము జరిగింది.

పాల్గోన్నవారు, సీపీఐ మండలసహయ కార్యదర్శులు,చేనేతమధు,చికెన్ బాషా,రైతుసంఘము మండల అద్యక్షులు బయన్న, వ్యవసాయమండలకార్యదర్శి మునిస్వామి, రైతుసంఘము నాయకులు, బండివెంకటరాముడు, రామసుబ్బారెడ్డి, నారప్ప, ముత్యాలు రుప్లానాయక్, శ్రీనివాసులు, రామాంజినేయులు, రామక్రిష్ణ, ఆదినారాయణ, అజయ్,తాతయ్య, తదితరులు

## ధర్మవరం లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

ధర్మవరం,సెప్టెంబర్ 01 (అనంత ప్రభ )

బీహార్‌లో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ఓటర్ అధికార్ యాత్ర సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మరియు ఆయన తల్లి హీరాబెన్ మోడీ గారి గురించి కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ దుర్వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు ధర్మవరంలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారీ స్థాయి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి బీజేపీ కార్యకర్తలు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.... "ప్రపంచం మొత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని గౌరవిస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మాత్రం భారత రాజకీయాల్లో దూషణలు, దిక్కారాలు ప్రధాన మంత్రంగా పెట్టుకుని ప్రతికూల రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. మోడీ గారి తల్లిపై కాంగ్రెస్ నేతలు ఉపయోగించిన జుగుప్సాకరమైన భాష దేశ ప్రజలను అవమానించే చర్య. ఇది మహిళా సమాజం మొత్తాన్ని కించపరచడమే అని" అన్నారు. అలాగే, "మోడీ గారి తల్లి హీరాబెన్ గారు పేద కుటుంబంలో కష్టాలు, కఠిన శ్రమతో పిల్లలను పెంచి, విలువలతో తీర్చిదిద్దారు. అలాంటి మహనీయురాలిపై కాంగ్రెస్ నేతలు ఇలాంటి దుర్భాషలు ఉపయోగించడం కాంగ్రెస్ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శనం. ఇది భారతీయ సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలపై మచ్చ వేసే చర్య. కాంగ్రెస్ పార్టీ ఈ ఘటనపై వెంటనే ప్రజల ముందుకు వచ్చి క్షమాపణ చెప్పాలి. లేకపోతే దేశ వ్యాప్తంగా నిరసనల తుఫాన్‌ను ఎదుర్కొక తప్పదని" వారు హెచ్చరించారు. ఓటర్ అధికార్ యాత్ర పేరుతో రాహుల్ గాంధీ చేస్తున్నది అసలు ప్రజా ప్రయోజనాల కోసం కాదని,



కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు కొనసాగించేందుకు చొరబాటుదారుల రక్షణ యాత్ర చేస్తున్నారని బీజేపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఓబులేసు, తలమర్ల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర తాడిమర్రి అధ్యక్షులు దేవర రాము, జిల్లా కార్యదర్శి డోలా రాజా రెడ్డి, పోతుకుంట రాజు, భారతి, గుండా పుల్లయ్య, గిర్రాజు నగేష్, మైనార్టీ నాయకులు నబి రసూల్, కుంచపు నారప్ప, జూటూరు వెంకటేష్, సాకే మహేష్, పోతులయ్య, మహిళా మోర్చా నాయకురాలు వరలక్ష్మి, శారదమ్మ, రాధమ్మ, నాగరత్నమ్మ మంజుల కుసుమ జయరాం, గాయత్రి యాదవ్, నాగభూషణ, జింకా ప్రవీణ్, కొండమీద రాయుడు, గొట్లూరు అనిల్, చెన్నా ఆదినారాయణ, ఓం ప్రకాష్ గౌడ్, మహేష్ ప్రజాపతి, యువ మోర్చా కార్యకర్తలు, అనేక మంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సీఎంగా పదవి చేపట్టి 30 ఏళ్లు పూర్తైన సందర్భంగా మంత్రులతో కలిసి ఆర్.అండ్.బి అతిథి గృహంలో కేక్ కటింగ్

అనంతపురం,సెప్టెంబర్ 01 (అనంత ప్రభ )

ఒక ముఖ్యమంత్రి ఎలా ఉండాలన్నది రాబోయే తరాలకు కూడా సీఎం చంద్రబాబు నాయుడు స్ఫూర్తిగా నిలుస్తారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో అనంతపురం పార్లమెంట్ కి సంబంధించిన కీలక సమావేశం ఆర్.అండ్.బి అతిథి గృహంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, బిసి శాఖ మంత్రి సవిత, ముఖ్యమంత్రి కార్యక్రమాల కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఉమ్మడి అనంతపురం జిల్లా అబ్జర్వర్ కోవెలమూడి నాని, ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసి 30ఏళ్లు పూర్తైన సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈసందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ 75 ఏళ్ల వయసులో కూడా ఒక యువకుడిలా రాష్ట్రం కోసం శ్రమిస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. ప్రజల వద్దకే పాలన మొదలుకొని ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన



ఆధ్యుడు చంద్రబాబు అన్నారు. సాంకేతిక విజ్ఞానాన్ని పేదింట విద్యార్థులు అభ్యసించే విధంగా చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. మూడు దశాబ్దాల రాజకీయ ప్రయాణంలో ఏపీని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ.. ముఖ్యమంత్రిగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్నారన్నారు. ఆనాడు హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా.. ఈరోజు అమరావతిని ప్రపంచం అబ్బురపడేలా తీర్చిదిద్దుతున్న చంద్రబాబు నాయకత్వంలో పని చేయడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ రోజు ఎమ్మెల్యేగా ఉన్నానంటే ఆయన చలువేనన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు

## 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' విస్తృత స్థాయి సమావేశం

కళ్యాణదుర్గం,సెప్టెంబర్ 01 (అనంత ప్రభ )

స్థానిక కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఒంటిమిద్ది గ్రామంలోని 3 వ, 6 వ వార్డులలో తలారి రంగయ్య గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' విస్తృత స్థాయి సమావేశం లో, ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు, వైఎస్ఆర్‌సీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు శ్రీ అనంత వెంకటరామిరెడ్డి గారు, వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు శ్రీ నరేష్‌రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలు నేరుగా బ్యాంకు ఖాతాలకు జమచేసి, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక నాయకుడు మన జగన్ మోహన్ రెడ్డి గారని, కాని ప్రస్తుత ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరపున నాయకులు ప్రశ్నించినపుడు మాత్రమే ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అందిస్తున్నారని,



పూర్తి చిత్తసుద్ధి తో కాకుండా, ప్రజలను మభ్యపెట్టే ధోరణిలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ప్రతి కార్యకర్త వాస్తవాలను 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' ద్వారా ప్రతి ఇంటికి చేరవేసి, ప్రజలను చైతన్య పరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ గారు, శ్రీ తిప్పేస్వామి గారు, శ్రీ ఉమా మహేశ్వర నాయుడు గారు, వైసీపీ సీనియర్ నాయకులు, స్థానిక జడ్పిటీసి, ఎంపీపీ, మహిళా నాయకులు, వైసీపీ అనుబంధ సంఘాల నాయకులు మరియు పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు

## సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం



యాడికి , సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)

రేషన్ షాపులలో బియ్యం తక్కువ తూకాలపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జూటూరు మహమ్మద్ రఫీ, వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని పలు రేషన్ దుకాణాలలో డీలర్లు ఇష్టానుసారంగా బియ్యం తక్కువ తూకాలు వేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, అదేవిధంగా జొన్నలు కేజీ తూకంతో కాకుండా డబ్బాతో కొలిచి వేస్తున్నారని ఈ విధంగా డబ్బాతో కొలిచి వేయడం వలన కిలో జొన్నలకి బదులు 800 గ్రాములు జొన్నలు వస్తున్నాయని అన్నారు. ఇటువంటి డీలర్లపై చర్యలు తీసుకొని నిరుపేదలకు నిత్యవసర సరుకులు సక్రమంగా అందేటట్టు చూడాలని తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికి సిపిఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి సిపిఐ మండల సహాయ వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుళాయి రెడ్డి సిపిఐ నాయకులు గరిడి శివన్న, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఆదినారాయణ యాదవ్ పాల్గొన్నారు

## అనంతను కలిసిన స్టాండింగ్ కమిటీ సభ్యులు



అనంతపురము,సెప్టెంబర్ 01 (అనంత ప్రభ )

అనంతపురం నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ నూతన సభ్యులు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు స్టాండింగ్ కమిటీలో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలపై గళం విప్పితూనే అనంతపురం నగర అభివృద్ధికి కృషి చేయాలని అనంత వెంకటరామిరెడ్డి వారికి సూచించారు. అనంతను కలిసిన వారిలో స్టాండింగ్ కమిటీ సభ్యులు బి.లావణ్య, ఎం.దేవి, పి.రామాంజినమ్మ, కె.జయలలిత, జి.మల్లికార్జున ఉన్నారు. కాగా అనంతపురం కార్పొరేషన్‌లో స్టాండింగ్ కమిటీలోని ఐదు స్థానాలకు గత నెలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఐదుగురు మాత్రమే నామినేషన్లు వేయడంతో వారంతా ఏకగ్రీవమయ్యారు. ఇదిలా ఉండగా అనంత వెంకటరామిరెడ్డి సృగృహంలో స్టాండింగ్ కమిటీ సభ్యులను వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్ అభినందనలు తెలియజేశారు

## నూతన బేసిక్ ప్లాన్ తో బిఎస్ఎన్ఎల్ ఫైబర్ టీవీ నెట్వర్క్

- బిఎస్ఎన్ఎల్ ట్రిపుల్ ప్లే బేసిక్ ప్రణాళిక
- కేబుల్ ఆపరేటర్లకు కేవలం 400 రూప్ష లకే
- 20 మెగా బిట్స్ ఫర్ సెకండ్ (ఎం.బి) స్పీడ్ అన్ లిమిటెడ్ ఇంటర్నెట్
- ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి జనరల్ మేనేజర్ మజీబ్

అనంతపురం, సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)

భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ 400 ల రూపాయలకే కొత్త ట్రిపుల్ ప్లే ( FTTH ) ఫైబర్ టీవీ బేసిక్ ప్లాన్ ను ప్రవేశపెట్టింది. స్థానిక కేబుల్ ఆపరేటర్లు (LCO) నుండి ఈ ప్లాన్ కు మంచి స్పందన లభిస్తోంది. కొంతమంది కేబుల్ ఆపరేటర్లు బిఎస్ఎన్ఎల్ లో భాగస్వామి (tip ) గా నమోదు చేసుకుని ఇప్పటికే ( FTTH ) సేవలను ప్రారంభించారు. ప్రస్తుత భాగస్వాములు కూడా ఈ సేవలను అందించవచ్చు. ఇందులో 20 Mbps వేగంతో అపరమిత ఇంటర్నెట్, అపరమిత వాయిస్ కాల్స్ మరియు 400ం ఉచిత ఛానెల్ తో పాటు 44 తెలుగు పే ఛానెల్ లను వీక్షించవచ్చు. అంతేకాకుండా 9 OTTs కూడా ఇందులో ఉన్నాయి. ఇంటర్నెట్ మరియు టీవీ చానళ్లను పొందడానికి 140 రూపాయలతో ప్రీ పెయిడ్ రీఛార్జ్ తప్పనిసరిగా చేసుకోవాలి. డిజిటల్ అగ్రిమెంట్ కోసం 500 రూపాయలను మాత్రమే చెల్లించి బిఎస్ఎన్ఎల్ లో భాగస్వామి (tip ) గా నమోదు చేసుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో OLT కనెక్టివిటీకి ఎటువంటి చార్జులు చెల్లించవలసిన అవసరం లేదు మరియు పట్టణ ప్రాంతాల్లో రూ.2500+జీఎస్టీ మాత్రమే చెల్లించాలి. బిఎస్ఎన్ఎల్ లో భాగస్వామి (tip ) గా ఉంటూ ( FTTH ) సేవలను అందిస్తూ చాలామంది జీవనోపాధి పొందుతున్నారని తెలియజేయడానికి హర్షిస్తున్నాము. ఆసక్తి గల ఆపరేటర్లు బిఎస్ఎన్ఎల్ లో భాగస్వామి (tip ) గా నమోదు చేసుకోవడానికి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అనంతపురంలోని PGM కార్యాలయాన్ని నేరుగా సంప్రదించవచ్చని టెలికాం ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ షేక్ మజీబ్ షాషా తెలియజేశారు.

## 108 ప్రాభించిన యమ్.యల్.ఏ. దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం, సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)

.అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో నూతనవాహనం 108ను ప్రారంభించిన మంత్రి పయ్యావుల కేశవ్

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారు, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ గారు, సహచరతెలుగుదేశం ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## రాయల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవకులకు ఘన సన్మానము



యాడికి , సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)

సామాజిక సేవలో ముందుండే వ్యక్తులను గుర్తించి గౌరవించడం ఓ బాధ్యతగా భావిస్తూ రాయల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమాన్ని యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు వివిధ సామాజిక సేవా రంగాల్లో కృషి చేస్తున్న పలువురు వ్యక్తులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాడికి మండల విద్యాధికారి కాశప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతా రామాంజనే-యులు పాల్గొన్నారు. రాయల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పసల శ్రీధర్ మాట్లాడుతూ సేవాభావం కలిగిన వారు సమాజానికి దిశానిర్దేశకులని, వీరి సేవలకు గుర్తింపునివ్వడం మా రాయల చారిటబుల్ ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ సంజీవరాయుడును సన్మానిస్తూ పదివేల రూపాయల చెక్కును అందించారు, యోగ శిక్షకులు శ్రీ గరిడీ శివన్న, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, ధ్రువ నారాయణ , కోన రోడ్డులో వృద్ధాశ్రమం నిర్వహిస్తున్న వెంకట్రాముడు, గతంలో చందన హైస్కూల్ నందు పనిచేసిన సంజీవరాయనికి తదితరులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సామాజిక సేవ విలువలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసులు, శశిధర్, ఆనంద్, బండారు బాల, పామిశెట్టి రఘు తదితర గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది శ్రీనివాసులు యాదవ్, రవికుమార్, నాగన్న, మంజుల వాణి, శ్రీదేవి, కవిత, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శింగనమల మండలంలోఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ డబ్బులు పంపిణీ కార్యక్రమం



శింగనమల, సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)

శింగనమల మండలంలోని గుమ్మేపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ డబ్బులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. దేశంలోనే పింఛన్ల సంక్షేమ పథకానికి ఆద్యులు టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్. దశాబ్దాల క్రితమే పేదలకు ఆర్థికంగా ఆదుకున్న ఘనత ఎన్టీఆర్ . ఆ తర్వాత పింఛన్లను రూ.200 నుంచి రూ.2000 కు, రూ.3000 నుండి రూ.4000 కు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దక్కుతుంది.

గత వైసీపీ ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికెట్లతో దివ్యాంగ పెన్షన్లు పొందారు. అలాంటి పింఛన్ల తొలగింపునకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అయితే కొన్ని కారణాలతో వెరిఫికేషన్లో అర్హులకు కూడా నోటీసులు రావడం బాధాకరం. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్హులైన ఏ ఒక్కరికి అన్యాయం జరగదని, అర్హులైన అందరికీ దివ్యాంగ పింఛన్ ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అర్హులైన వారందరికీ పింఛన్ల డబ్బులు పంపిణీ చేయడం జరిగింది.

## రైతుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలి



యాడికి , సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)

రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం వారు డిమాండ్ చేశారు. సోమవారం యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షతన రైతాంగ కోరికల దినోత్సవం సందర్భంగా తాడపత్రి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ఓబిరెడ్డి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాముడు యాదవ్ మరియు జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. పాలకులు అధికారంలోకి రాకముందు రైతే రాజు రైతు లేనిదే రాజ్యం లేదు అని గొప్ప మాటలు చెప్పడం, అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన ఆ మాటలన్నీ నీటి మూటలుగా మారుతున్నాయని అందువలన రైతులు ప్రతి సంవత్సరం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల వైపు మల్లుతున్నారని, ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతున్నదని, కూటమి ప్రభుత్వం ప్రతి రైతుకు 20వేల రూపాయలను సాగుసాయం వెంటనే అందించాలని పంటలు నష్టపోయిన రైతులందరికీ పంట నష్టపరిహారం అందించాలని నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టేలా చట్టాలు రూపొందించాలని ఏపీ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, కుల్లాయిరెడ్డి, ఆదినారాయణ, యాదవ్, నబి రసూల్, గరిడీ శివన్న, రామసుబ్బారెడ్డి, సురేష్, వెంకటరమణయ్య, మాబుపీరా, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



కొత్త చెరువు,సెప్టెంబర్ 01 (అనంత ప్రభ )

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.

కొత్తచెరువు మండలం కొడవగానిపల్లి ఎస్సీ కాలనీలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులమీదుగా సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తుల ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాల మధ్య కూటమి పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే పల్లె సింధూర కు పుష్ప గుచ్చం అందించి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. దేశంలోని అత్యధిక పెన్షన్ అందజేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. పేదల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకుగా అండగా ఉంటారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసినప్పటికీ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పోలవరం,ఆమరావతి రాజధాని నిర్మాణం వంటి అభివృద్ధి పనులు సాగుతున్నాయని తెలిపారు. సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం కొడవగానిపల్లిలో 10 ఏళ్ల దివ్యాంగుడు మోహన్ కృష్ణ అనే బాలుడికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ట్రై సైకిల్ ను అందజేశారు. తలమర్ల లో నల్లమ్మ అనే దివ్యాంగురాలుకు ,9 సంవత్సరాల దివ్యాంగుడు వెంకటేష్ అనే అబ్బాయికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ట్రై సైకిళ్లను అందించిన సందర్భంగా దివ్యాంగులు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇండ్ల వెంకటం పల్లి తలమర్ల మీర్జాపురం బంగారు చిన్న పల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే వెంట కొత్త చెరువు మండల కూటమి పార్టీల నాయకులు టిడిపి కన్వీనర్లు రామకృష్ణ వలపు శ్రీనివాసులు టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు మీర్జాపురం గోపాల్ రెడ్డి ,కూటమి పార్టీల కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రతిష్ఠాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



ఆత్మకూరు, సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో సోమవారం రోజున సచివాలయ అధికారులు మరియు టిడిపి మండల కన్వీనర్ కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాప్య వికలాంగ వితంతు ఒంటరి మహిళ చేతివృత్తుల మరియు హెల్త్ పెన్షన్లను ప్రతి లబ్ధిదారునికి ఇంటి దగ్గరకే వెళ్లి అందించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీపై వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రతి గ్రామంలోని నాయకులు కార్యకర్తలు తిప్పి కొట్టాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పెన్షన్ పంపిణీ చేస్తుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు. మండల ఎంపీడీవో లక్ష్మీ నరసింహ , సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ హరి,మజీ మండలకన్వీనర్ సూర్యనారాయణ, ఎస్టీ సెల్ పార్లమెంటు సభ్యులు కేశవ, రైతు సంఘం అధ్యక్షులు రవీంద్రారెడ్డి,కందుల ఓబులపతి,వడ్డే సం-ళ,మంగళ ఆనంద్, ఏకాంత్,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ అధికారులు హాజరై పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం



అనంతపురము,సెప్టెంబర్ 01 (అనంత ప్రభ )

అనంతపురం ఈరోజు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారితో కలిసి 9వ డివిజన్, 31వ డివిజన్, రుద్రంపేట , పంతుల కాలనీ నందు పార్లమెంట్ అధ్యక్షులు వెంకటసుదు యాదవ్ గారు, కమిషనర్ బాలస్వామి గారు, సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులతో కలిసి పాల్గొనడం జరిగినది. తదుపరి 48వ డివిజన్ నందు పెన్షన్ కార్యక్రమంలో తుల్జాపూర్ స్వప్న గారి ఆధ్వర్యంలో పెన్షన్ కార్యక్రమం.. డివిజన్ అధ్యక్షులు కృష్ణ, యూనిట్ కో కన్వీనర్ మహేశ్వరి, బూత్ కన్వీనర్స్ నాగేంద్ర , నిషార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న...

తుల్జాపూర్ స్వప్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్పాలుగోన్నారు

## ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ నిర్వాకం



కూడేరు, సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కలగళ్ళ గ్రామంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ అంతా నా ఇష్టం ఉన్నట్టు గా వ్యవహరిస్తూన్నట్టు సమాచారం.అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ప్రతి లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్ళు పెన్షన్ పంపిణీ చేయాలి. అలాంటిది ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ అనిల్ మాత్రం ఒక పార్టీ నాయకుడు పేరు చెప్పి లబ్ధిదారులందరినీ ఒకే చోట పెన్షన్ పంపిణీ చేయడంతో సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. గతంలో లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ పంపిణీ చేసేవారని కానీ ఈ టెక్నికల్ అసిస్టెంట్ లబ్ధిదారులందరి ఒకే చోటుకి రమ్మని పింఛన్లు పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు.

## నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఆత్మకూరు, సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మొదటిసారి పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి అభినందనలు తెలియచేయడం జరిగింది. ఇ కార్యక్రమ లో ఆత్మకూరు మండల కన్వినర్ శ్రీనివాసులు, మాజీ కన్వినర్ వేణుగోపాల్, మాజీ కన్వీనర్ హనుమంత చౌదరి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు మంగళ ఆనందు, వడ్డే సరళ, డీలర్ మల్లన్న, సింగం పల్లె ముత్యాల, గ్రామకంఠ అధ్యక్షుడు మురళి, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాకే రామకృష్ణ, బూత్ కన్వీనర్ రామదాసు, ఆక్కులన్నా, వెంకటేశు, కురువ ఆజప్ప, ఏకాంతం, మహిళ విభాగం సుజాత, ఆదెమ్మ, దాము, కురుబ మనోహర, చాకలి రవి, స్కూల్ కమిటీ చైర్మన్ మజ్జిగ అశోక, బొమ్మయ్య, సీనియర్ నాయకుడు నరసింహప్ప, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ



అనంతపురం, సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)

అనంతపురం రూరల్ మండలంలోని చియ్యేడు గ్రామంలో సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్డీఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్పి సీఈవో శివశంకర్, డ్వామా పీడీ సలీం బాషా, సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు..

## తాడిపత్రి పట్టణం 30 వార్డ్ భగత్ సింగ్ నగర్లో పింఛన్ పంపిణీ కార్యక్రమం



తాడిపత్రి, సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)

తాడిపత్రి పట్టణం 30 వార్డ్ భగత్ సింగ్ నగర్లో పింఛన్ పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగినది. వైసిపి నాయకులు చేస్తున్నటువంటి దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ అర్హులైన ప్రతి ఒక్క వికలాంగులకు పింఛన్ పంపిణీ చేయడం జరిగినది.

# ఏపీ అభివృద్ధికి నిత్య దార్శనీకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు



పుట్టపర్తి, సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మార్గదర్శకుడు దశాదిశా నిర్దేశకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి లు పేర్కొన్నారు. తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించి నేటితో 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

1995 సెప్టెంబర్ 1న తొలిసారిగా ఉమ్మడి ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేపట్టారు.

తొలిసారి, రెండోసారి కలిపి 2004 మే 29 వరకు సీఎంగా.. 8 ఏళ్ల 8 నెలల 13 రోజులు సీఎంగా కొనసాగారు.

మూడోసారి నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ 2014 జూన్ 8 నుంచి 2019 మే 29 వరకు సీఎంగా చంద్రబాబు పనిచేశారు.

నాలుగోసారి 2024 జూన్ 12 నుంచి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా కొనసాగుతున్నారు.

నేటివరకు మొత్తం 14 ఏళ్ల 11 నెలలు.. అంటే 5,442 రోజులు సీఎంగా చంద్రబాబు.. 15 ఏళ్ల కాలంలో అనేక సంక్షోభాలను పరిష్కరించిన అధినేత చంద్రబాబు అని కొనియాడారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హైటెక్ సిటీ, సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డుతో.. హైదరాబాద్ రూపురేఖలను మార్చారని తెలిపారు.

నాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీ.. నేడు అమరావతిలో క్వాంటం వ్యాలీకు చంద్రబాబు రూప కర్త అని అన్నారు.

2024లో చంద్రబాబు నాయుడు సీఎం కాగానే సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారనీ తెలిపారు.

కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి, పోలవరం నిర్మాణం, విశాఖను ఆర్థిక, ఐటీ రాజధాని, అమరావతి, పోలవరం నిర్మాణం, విశాఖను ఆర్థిక, ఐటీ రాజధాని, రాయలసీమను పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.

నేటికీ సీఎం పదవీ బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ముఖ్యమంత్రి చంద్రబాబు కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు

# సత్య కుమార్ యాదవ్ ఆదేశాలు
# హరీష్ బాబు పర్యవేక్షణలో ప్రశాంతంగా నిమజ్జనాలు



ధర్మవరం,సెప్టెంబర్ 01 (అనంత ప్రభ )
ధర్మవరం పట్టణంలో గత మూడు రోజులుగా శనివారం, ఆదివారం, సోమవారం వరుసగా జరిగిన గణపతి నిమజ్జనోత్సవాలు ఈసారి విశేషంగా నిలిచాయి. భక్తి శ్రద్ధలతో వేలాది మంది హైందవ భక్తులు తమ గణేశ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి, ధర్మవరం చెరువులో నిమజ్జనం చేశారు. ఈసారి నిమజ్జన మహోత్సవం ప్రత్యేకత ఏమిటంటే, మొత్తం కార్యక్రమం పూర్తిస్థాయిలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పర్యవేక్షణలో అత్యుత్తమంగా నిర్వహించబడింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ముందుగానే అధికారులు, శాఖాధిపతులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆ ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేయించడంలో హరీష్ బాబు కీలక పాత్ర పోషించారు. చెరువు వద్ద రెండు భారీ క్రేన్ల ఏర్పాటు, ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక ప్లాన్, భద్రతా చర్యలు, ఆరోగ్య మరియు విద్యుత్ శాఖల సమన్వయం %-% ప్రతి అంశం హరీష్ బాబు స్వయంగా పర్యవేక్షించారు. ఈ మూడు రోజులపాటు హరీష్ బాబు స్వయంగా నిమజ్జన ఊరేగింపులు ప్రారంభమయ్యే ప్రాంతాలన్నీ సందర్శించి, చెరువు వద్దకు చేరే వరకూ భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడానికి ప్రయత్నించారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి తక్షణమే పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం హిందూ సమాజం తమ సనాతన సంప్రదాయాలను భక్తిశ్రద్ధలతో ఆచరించుకునేలా ఏర్పాట్లు చేయడం మనకు గర్వకారణం. ఈసారి నిమజ్జనాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, సజావుగా జరగడం సత్యకుమార్ యాదవ్ నాయకత్వం, అధికారుల కృషి, ప్రజల సహకారం ఫలితమే అని తెలిపారు. ధర్మవరం పట్టణంలోని అన్ని గణపతి మండపాలను స్వయంగా సందర్శించి, మండప నిర్వాహకులతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. వాలంటీర్లకు ప్రత్యేక సూచనలు ఇచ్చి, భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిమజ్జనాలను పూర్తి చేసుకునేలా మార్గదర్శకాలు అందించారు. చెరువు వద్ద అత్యవసర వైద్య బృందం, తాగునీటి సౌకర్యాలు, ట్రాఫిక్ కంట్రోల్ వంటి ఏర్పాట్లను కూడా తనిఖీ చేశారు. ఈ సంవత్సరం గణపతి నిమజ్జనోత్సవాల్లో హరీష్ బాబు పాత్రను భక్తులు ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నారు. ఆయన సమన్వయ కృషి వల్లే ఈ మూడు రోజులపాటు ధర్మవరం పట్టణంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, సురక్షితంగా, శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది

# ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం...




పుట్టపర్తి, సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)
ఫిర్యాదులను చట్ట పరిధిలో విచారించి సత్వరమే బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ గారు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారించి న్యాయపరమైనటువంటి వాటికి సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భూ తగాదాలు, సైబర్ మోసాలు ,ఉద్యోగాలు, వ్యాపారల పేరుతో మోసాలు , తదితర వంటి సమస్యలపై ఈ రోజు మొత్తం 45 ఫిర్యాదులు అందజేశారు.

# మెగా డీఎస్సీలో 25వ ర్యాంకు సాధించిన బాల నరసయ్య

- తాడిపత్రికి చెందిన బాల నరసయ్య
- ఫిజిక్స్ విభాగంలో 25 ర్యాంకు
- స్కూల్ అసిస్టెంట్ గా ఎంపికయ్యారు
- అభినందనలు తెలిపిన వీరి అన్న విద్యుత్ శాఖ ఏ. ఏ. ఓ. నరసప్ప



తమ్ముడు బాల నరసయ్యకు కేక్ తినిపించిన వీరి అన్న విద్యుత్ శాఖ ఏ. ఏ. ఓ. నరసప్ప




తాడిపత్రి, సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో ఎస్ బాల నరసయ్య మెగా డీఎస్సీ 2025 పరీక్షలో జిల్లా సా-ధ్యిలో ఫిజికల్ సైన్స్ విభాగంలో 25వ ర్యాంక్ సాధించి స్కూల్ అసిస్టెంట్ గా ఎంపికయ్యారు. వీరి స్వస్థలం తాడిపత్రి. తల్లి దండ్రులు సిద్దా కృష్ణ, సిద్దా శింగరమ్మల కుమారుడు ఎస్ బాల నరసయ్య. వీరిది పేదరిక కుటుంబమైనను తల్లిదండ్రులు కష్టపడి చదివించారు. వీరి అన్న ఎస్ నరసప్ప తాడిపత్రి పట్టణ విద్యుత్ శాఖలో ఏ. ఏ. ఓ. గా విధులు నిర్వహిస్తున్నారు. బాల నరసయ్య విద్యాభ్యాసం 1 వ తరగతి నుండి 10వ తరగతి వరకు తాడిపత్రి లోని శ్రీ ప్రకాశం మునిసిపల్ ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్మీడియట్ (ఎంపీసీ)ని తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ (బి.ఎస్సి)ని తాడిపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్తిచేసుకుని ఉన్నత చదువుల కొరకు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నుండి ఎం. ఎస్. సి (ఫిజిక్స్), అనంతపురం జిల్లాలోని శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ (బీ. ఎడ్) మరియు మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఎం.ఈ.డి) వంటి ఉన్నత చదువులు పూర్తి చేసుకున్నారు. ప్రస్తుతము తాడిపత్రి పట్టణంలోని జెసిఎన్ఆర్-ఎమ్ డిగ్రీ కళాశాల యందు గడిచిన కొంతకాలంగా ఫిజిక్స్ లెక్చరర్ గా పనిచేయుచున్నారు. తాడిపత్రి పట్టణ విద్యుత్ శాఖలో ఏ. ఏ. ఓ. గా విధులు నిర్వహిస్తున్న వీరి అన్న ఎస్. నరసప్ప మాట్లాడుతూ... నేను నా తమ్ముడు బాల నరసయ్య ఇరువురము తాడిపత్రి పట్టణానికి చెందిన ఒక సాధారణ పేదరిక కుటుంబం నుంచి వచ్చాము. మా ఇద్దరి విద్యాభ్యాసమంతయు ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేసుకోవడం మరియు నేను తాడిపత్రి పట్టణంలో పుట్టి, పెరిగి, తాడిపత్రిలో చదువుకొని, తాడిపత్రి పట్టణ విద్యుత్ శాఖలో ఏ. ఏ. ఓ. గా విధులు నిర్వహించటం నా అదృష్టం గా భావిస్తున్నాను. అదే రీతిగా నా తమ్ముడు బాల నరసయ్య కూడా మెగా డీఎస్సీ 2025 లో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని సాధించడం ద్వారా మా కుటుంబానికి ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, విజయాన్ని సాధించిన తన తమ్ముడు బాల నరసయ్యకు కేక్ తినిపించి అభినందనలు తెలుపుతూ ఆనందాన్ని వ్యక్తపరిచిన వీరి అన్న విద్యుత్ శాఖ ఏ. ఏ. ఓ. నరసప్ప

# లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేసిన
# జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



పుట్టపర్తి, సెప్టెంబర్ 01 (అనంత ప్రభ)
సోమవారం పుట్టపర్తి మండలం, పెడబల్లి గ్రామ పంచాయతీ లో లబ్ధిదారులకు సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన రామ లక్ష్మమ్మ, 70 సం.లు (బెడ్ రిడెన్) రూ.15000/-,లివీరేష్, 40 సం.లు రూ.15000/- (బెడ్ రిడెన్) లకు పెన్షన్ కలెక్టర్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ లబ్దిదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పథకాల లబ్దిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శుభదాసు, ఎంపిడిఓ నాగేశ్వర రెడ్డి, తహసీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు







# డస్ట్ అలర్జీ ఉందా.. ఇంటిని ఇలా క్లీన్ చేయండి..

అలర్జీ.. చాలా సమస్యలకి ఈ చిన్న సమస్య కారణం. దీని వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. ఇంట్లోని చిన్న దుమ్ము వల్ల ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. అలాంటప్పుడు ప్రతి మూలని చక్కగా క్లీన్ చేయడం అనేది చాలా ముఖ్యం. కానీ, మనం అలా చేయలేం. ఎలా క్లీన్ చేయాలో తెలియదు. అలాంటివారికి ఓ అవగాహన కోసమే ఈ టిప్స్.

**ఇంట్లోని క్రిములే కారణం..**

ఆస్తమా, ఇతర బ్రీథింగ్ ప్రాబ్లమ్స్ రావడానికి ఇంట్లోని దుమ్ము కారకాలు ముఖ్య కారణం. వీటిని తొలగిస్తే చాలా వరకూ సమస్యలు దూరమవుతాయి. అందుకే ఎప్పటికప్పుడు ఇంటిని క్లీన్ చేస్తుండాలి. ఎంత క్లీన్ చేసినా, చేసే టైమ్‌లో, చేశాక కూడా కొన్ని క్రిముల వల్ల చాలా సమస్యలు వస్తాయి. అలాంటి వారు కొన్ని టిప్స్ పాటించడం మంచిది.

**మాస్క్..**

ఇల్లు క్లీన్ చేసేటప్పుడు మాస్క్ వాడాలి. ముఖ్యంగా అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు డిస్పోజబుల్, ఉతికిన మాస్క్‌లను వాడండి. ఇవి కూడా స్కిన్ ఫ్రెండ్లీగా ఉండాలి. చర్మానికి ఇబ్బంది పెట్టకుండాలి. కాటన్ మాస్క్‌లు వాడండి.

**క్లీన్ చేశాక..**

చాలా మంది మైక్రోఫైబర్ క్లాత్స్, కాటన్ టవల్స్‌తో ఇంటిని క్లీన్ చేస్తుంటారు. వీటితో క్లీన్ చేశాక చక్కగా వాటిని నీటితో ఉతకడం మంచిది. మాప్స్ హెడ్స్ క్లీన్ చేయాలి. ఎప్పటికప్పుడు మాప్ హెడ్స్ క్లీన్ చేయడం మంచిది.

**డిస్పోజబుల్ మంచివి..**

సింథటిక్ డస్టింగ్ వైప్స్ వంటి వాటికి దుమ్ము త్వరగా ఆకర్షిస్తాయి. అందుకే వీటిని వాడాక మళ్ళీ వాడకపోవడమే మంచిది. ఇవి తక్కువ ధరకే లభించడమే కాకుండా క్రిములని కూడా



దూరం చేస్తాయి. కాబట్టి వీటిని వాడడం చాలా మంచిది.

**క్లీనర్స్..**

చాలా మంది క్లీనింగ్ కోసం డిటర్జెంట్స్, స్టెయిన్ రిమూవల్ ప్రోడక్ట్స్ తీసుకుంటారు. అయితే, వాటిని వాడే ముందు లేబుల్స్ చేయడం మంచిది. ఇవి కూడా సువాసన లేనివి ప్లేన్‌వి తీసుకోవడం మంచిది. వైట్ వెనిగర్, బేకింగ్ సోడాతో కూడా క్లీన్ చేయొచ్చు. వీటిలో చక్కగా నిమ్మరసం కలిపి క్లీన్ చేయండి.

**వారానికి ఓసారి దుప్పట్లు..**

చాలా మంది పడక బట్టల్ని అంతగా పట్టించుకోరు. కానీ, ఎక్కువగా అలర్జీ కారక క్రిములు వీటిపైనే ఉంటాయి. కాబట్టి, వీటిని కచ్చితంగా వారానికి ఓసారైనా క్లీన్ చేయాలి. క్లీన్ చేశాక కచ్చితంగా ఎండలో ఆరబెట్టాలి.

# కళ్లు బాగా కనిపించాలంటే.. ఇవి కచ్చితంగా తినాలి..!



మన శరీరంలోని జ్ఞానేంద్రియాల్లో అతి ముఖ్యమైనవి కళ్లు. కళ్లు సరిగ్గా పనిచేయకపోతే.. ఏ పని సరిగ్గా చేయలేం. చదవడానికి, రాయడానికి, సాధారణ పనులు చేయడానికీ కష్టంగా మారుతుంది. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, కాలుష్యం, ఆహారపు అలవాట్లు, లైఫ్‌స్టైల్, మొబైల్ ఫోన్ల వాడకం కారణంగా.. దృష్టి సమస్యలతో భాదపడేవారి సంఖ్య రోజు-రోజుకూ ఎక్కువవుతోంది. దృష్టి సమస్యలతో బాధపడేవారు, కంటి చూపును రక్షించుకోవాలనుకునేవారు.. వారి డైట్ ఏ పోషకాలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం


**లుటిన్, జియాక్సంతిన్..**

లుటిన్, జియాక్సంతిన్ మన కంటిలో ఉండే.. కెరోటినాయిడ్లు. ఇవి సూర్యరశ్మి నుంచి కంటిని రక్షిస్తాయి. ఇవి లైట్ ఫిల్టర్‌గా పనిచేస్తాయి, యూవీ కిరణాల వల్ల కంటి కణజాలాలు దెబ్బతినకుండా కాపాడతాయి. అరోగ్యకరమైన కంటి కణాలకు హాని చేసే ఫ్రీ రాడికల్స్, అన్‌స్టేబుల్ మాలిక్యూల్స్ నుంచి జియాక్సంతిన్ రక్షిస్తుంది. లుటిన్ జియాక్సంతిన్ పొందడానికి.. మీ డైట్‌లో ముదరు ఆకుపచ్చ కూరలు, గుడ్లు, పసుపు, ఆరెంజ్ రంగు పండ్లు, బ్రోకలీ, మొక్కజొన్న, బఠానీ, కాలే వంటి ఆహార పదార్థాలు తీసుకోండి.

విటమిన్ సి ని ఆస్కార్బిక్ యాసిడ్ అని కూడా అంటారు. విటమిన్ సి ఆక్సిజన్ తీసుకోవడం, కంటి లోపల ఆక్సిజన్ తక్కువ స్థాయిని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. లెన్స్, విట్రస్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి, కంటి శుక్లాలం ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్ సి సహాయపడుతుంది. విటిమిన్ సి అధికంగా ఉండే... కివి, క్యాప్సికమ్, టమాటా, బ్రోకలీ, పాలకూర, జామ కాయ, సిట్రస్ పండ్లు, ద్రాక్ష పండ్లు మీ ఆహారంలో చేర్చుకోండి.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ. 50 లక్షల నుంచి రూ. 75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసన్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com